

# మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

శుక్రవారం 28- 03 - 2025

4 పేజీలు




## పిఠాపురం అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి



రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను యుద్ధ ప్రాతిపదికన నెరవేర్చే ఆ విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని దీనిలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర పురోగతి పరుగులు పెడుతుందన్నారు పిఠాపురంలో నిర్వహించే పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ నిధులతో చేపట్టిన రహదారుల నిర్మాణాలు ఉపాదా హామీ కార్యక్రమాలు అమలుపై పురోగతి నివేదికలు సిద్ధం చేయాలని పిఠాపురం శాసనసభ్యుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారులకు స్పష్టం చేశారు అలాగే పిఠాపురం మున్సిపాలిటీ గొల్లప్రోలు నగర పంచాయతీ అధికారు లు.త్రాగునీటిసరఫరాపైదృష్టి కేంద్రీకించా లన్నారు ఈ వేసవికాలంలో ప్రజలకు ఎటువంటి త్రాగునీటి అంతరాయం కల్పించిన చర్యలు తప్పవని అధికారులను రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హెచ్చరించారు పిఠాపురం నియోజకవర్గం లో ఉప ముఖ్యమంత్రి కార్యాలయం అధికారులు పిఠాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పాడా డైరెక్టర్ గురువారం పర్యటించి అభివృద్ధి పనులను సమీక్షించారు అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు నియోజకవర్గ అభివృద్ధి పనులకు వివిధ పథకాలద్వారానిధులను సమకూరుస్తున్నామని సమకూరుస్తు న్నామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు నియోజకవర్గం లో వివిధ శాఖల అధికారులు విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలన్నారు నియోజకవర్గంలోజరుగుతున్న అవకత వక పనులపైనివేదికనుతెప్పించుకోవడం కూడా జరుగుతుందన్నారు అలాగే నరేంద్ర మోడీ నేతృత్యంలో రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన నిధులు సమకూర్చడం జరుగుతుందన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్గదర్శకాలతో వాటిని సద్వినియోగ పరుచుకోవాలన్నారు. అలాగే పిఠాపురం నియోజకవర్గం లో శాంతి భద్రతల పై అధికారులతో చర్చించడం జరిగిందని రాష్ట్ర డిప్యూటీ సీఎం పిఠాపురం శాసనసభ్యుడు పవన్ కళ్యాణ్ వివరించారు....

## కూటమి ప్రభుత్వంలో కళలు, కళాకారులకు పెద్దపీట

**కళాకారులందరికీ ప్రపంచ నాటక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్**

**కనుమరుగైన కళలను, చేయూతకు నోచుకోని కళాకారులకు అండగా నిలిచి నాటక రంగానికి పునరుజ్జీవం తెస్తామన్న మంత్రి దుర్గేష్**



విజయవాడ మార్చ్ 27 మనం బ్యూరో కూటమి ప్రభుత్వంలో కళలకు, కళాకారులకు ఆదరణ కల్పించి పెద్దపీట వేస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. గురువారం ప్రపంచ నాటక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్ గత ప్రభుత్వంలో కనుమరుగైన కళలను, చేయూతకు నోచుకోని కళాకారులకు అండగా నిలిచి నాటక రంగానికి పునరుజ్జీవం తెస్తామన్నారు. కళలు, కళాకారులకు తగిన ప్రోత్సాహం అందించి అవార్డులతో సత్కరిస్తామన్నారు. నాటకం నిత్యనూతనం, సజీవం, అద్భుత దృశ్యకావ్యమని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ అభివర్ణించారు.మనిషిని మనిషిగా చూపించేది నాటకమని సంక్షోభం నుండి ప్రశాంతతవైపు, ఆవేదన నుండి ఆనందం వైపు, విలాపం నుండి ఉల్లాసం వైపు, అంధకారం నుండి ప్రకాశం వైపు నడిపించేది నాటకమని వివరించారు. చతుర్విధాభినయాలు నాటక ప్రదర్శనకు పట్టుగొమ్మలు అన్నారు. ఆ విశిష్టతను ప్రపంచానికి చాటి చెప్పడమే ప్రపంచ రంగస్థల దినోత్సవ ఉద్దేశమన్నారు. రంగస్థలంపై హావభావాలతో, సంభాషణా చాతుర్యంతో, పాత్రోచితమైన వేషధారణతో, నవరసాలకు ప్రతినిధులై ప్రేక్షక మనోఫలకంపై చిత్రించేవే నాటకంలోని పాత్రలు అని తెలిపిన మంత్రి దుర్గేష్ ఇటీవల తాను ప్రదర్శించిన బాలచంద్రుడి ఏకాపాత్రాభినయ పాత్రను గుర్తుచేసుకున్నారు.కళ ఒక సాధనం, జనచైతన్యానికి అదొక ఆయుధమని లెనిన్ వ్యాఖ్యలను ఈ సందర్భంగా గుర్తుచేశారు. భూత, భవిష్యత్, వర్తమానాలకు వారధిగా నిలిచే ఏకైక కళారూపం నాటకమని అలాంటి కళలను ప్రదర్శించే ప్రతిభ గల కళాకారులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తుందని మంత్రి దుర్గేష్ అన్నారు.

# ప్రాజెక్ట్ పనులు నిర్దేశించిన సమయంలో పూర్తిచేయని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్ లో పెట్టేందుకు వెనకాడబోము

- సీఎం చంద్రబాబునాయుడు
- **2027 పుష్కరాలకంటే ముందుగానే ప్రాజెక్ట్ పనులు పూర్తిచేసి జాతికి అంకితం ఇచ్చేలా అధికారులు, కాంట్రాక్టర్లు చిత్తశుద్ధితో పనిచేయాలి**
- **పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులు పూర్తికి దశలవారీగా లక్ష్యాల నిర్దేశం: సీఎం చంద్రబాబునాయుడు**
- **పాపికొండల నుండి ధవళేశ్వరం వరకు పర్యాటకంగా కూడా అభివృద్ధి చెందేలా చర్యలు-సీఎం**









ఏలూరు/పోలవరం, మార్చి , 27 : పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను నిర్దేశించిన సమయంలో పూర్తిచేయని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్ లో పెట్టేందుకు వెనుకాడబోమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హెచ్చరించారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం అధికారులు, కాంట్రాక్టర్లతో సీఎం ప్రాజెక్ట్ సమావేశపు హాలులో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ ను 2027 పుష్కరాలకు ముందుగానే పనులు పూర్తిచేసి జాతికి అంకితం ఇచ్చేలా లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలన్నారు. ఇందుకుగాను కాంట్రాక్టర్లు వారికి కేటాయించిన పనులను నిర్దేశించిన సమయానికంటే ముందుగానే పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మార్చి నెలాఖరుకు కాంట్రాక్టర్లకు నిర్దేశించిన పనులలో కొంతమంది కాంట్రాక్టర్లు వెనుకబడి ఉండడం, కొందరు సమావేశానికి హాజరు కాకపోవడంపై ముఖ్యమంతి స్పందిస్తూ పోలవరం ప్రాజెక్ట్ జాతీయ ప్రాజెక్ట్ అని దీని దృష్ట్యా పనులు పూర్తి చేయడంలో కాంట్రాక్టర్లు అలసత్వం వహించవద్దన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేసేందుకు దశలవారీగా లక్ష్యాలను నిర్దేశిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. డయాఫ్రమ్ నిర్మాణాన్ని 2025 డిసెంబర్ నాటికి పూర్తిచేయాలని,రైట్ మెయిన్ కెనాల్ కనెక్టవిటీ లను జులై, 2026 నాటికి పూర్తిచేయాలన్నారు. ఈ సి ఆర్ ఎఫ్ -గ్యాప్ 1 పనులను 2026 మార్చి , లోగా పూర్తి చేయాలన్నారు. ఈ సి ఆర్ ఎఫ్ -గ్యాప్ 2 పనులను 2027 డిసెంబర్ నాటికి లక్ష్యం నిర్దేశించినప్పటికీ గోదావరి పుష్కరాల కంటే ముందుగానే 2027, ఏప్రిల్ నాటికి పూర్తిచేసి, జాతికి అంకితం చేసేలా అధికారులు, కాంట్రాక్టర్లు పనిచేయాలన్నారు. అర్హులైన ప్రతీ నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాపికొండల నుండి ధవళేశ్వరం వరకు పర్యాటకంగా హెూటల్స్ ఏర్పాటుచేయడం, పోలవరం ప్రాజెక్ట్ వద్ద ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణంతోపాటు, పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రదేశాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. బట్రస్ డాం పూర్తి కి 82 కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయని అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ప్రాజెక్ట్ అత్యవసర పనులు నిమిత్తం 400 కోట్ల రూపాయలు, భూసేకరణ, పునరావాస కార్యక్రమాలకు అత్యవసరంగా 486 కోట్ల రూపాయలు మొత్తం 886 కోట్ల రూపాయలు అవసరం అవుతాయని ఇంజనీరింగ్ అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్, రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి డా. నిమ్మల రామానాయుడు, రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, జలవనరుల శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్, జలవనరుల శాఖ సలహాదారు ఎం. వెంకటేశ్వరరావు, ఆర్ అండ్ ఆర్ కమీషనర్ ఎస్. రామసుందర్ రెడ్డి, జెన్కో ఎండి చక్రధరబాబు, శాసనసభ్యులు చిర్రి బాలరాజు, పితాని సత్యనారాయణ, చింతమనేని ప్రభాకర్, సొంగా రోషన్ కుమార్, డా. కామినేని శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి, అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, రంపచోడవరం ఐటి డిఏ ప్రాజెక్ట్ అధికారి ఏ .సింహాచలం, పోలవరం ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్ కె. నరసింహామూర్తి, మెగా కంపెనీ డైరెక్టర్ సి.హెచ్. పి . సుబ్బయ్య,ఎం ప్రభృతులు పాల్గొన్నారు.

(జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖాధికారి, ఏలూరు జిల్లా, ఏలూరు వారిచే జారీ చేయబడినది)

## నేర నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం



**హెూంమంత్రి వంగలపూడి అనిత జగ్గయ్యపేటలో 508 సీసీ కెమెరాలను డీజీపీ హరీష్ కుమార్ గుప్తా , నేతలతో కలిసి ప్రారంభించిన హెూం మంత్రి అనిత**

జగ్గయ్యపేట మార్చి 27 మనం న్యూస్ సీసీ కెమెరాల ఏర్పాటుతో నేర నియంత్రణ నేర పరిశోధన సులభతరం అవుతాయని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. రాష్ట్రంలోనే తొలిసారిగా జగ్గయ్యపేట నియోజకవర్గ స్థాయిలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన 508 సీసీ కెమెరాలు రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా, ఎన్టీఆర్ జిల్లా కమిషనర్ రాజశేఖర బాబు ,ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ నందిగామ శాసనసభ్యురాలు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ల తో కలిసి హెూం మంత్రి అనిత ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలోని బి కన్వెన్షన్ హాలులోజరిగిన సభలో హెూంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ రాష్ట్ర ములోనే తొలిసారిగా దాతల సహకారంతో 508 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయటం అభినందనీయమని అందుకు సహకరించిన ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ కు దాతలకుఅభినందనలు తెలిపారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరు నిర్భయంగా సుఖశాంతులతో ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని ఆ లక్ష్య సాధన కోసమే పోలీస్ వ్యవస్థకృషి చేస్తుందని అన్నారు. ఇంట్లో టీవీ ఫ్రిడ్జ్ ఏసీ లాగా సీసీ కెమెరాలు కూడా అవసరమైన వస్తువులుగా మారాయి అన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో తొలిసారిగా జగ్గయ్యపేటలో వందలాది కెమెరాలను ఏర్పాటు చేయటం పట్ల నగర కమిషనర్ రాజశేఖర్ బాబును కృషిని అభినందించారు. గత ప్రభుత్వ పాలనలో పోలీస్ వ్యవస్థ నిర్వీర్యమైందని పోలీసులకు కనీస సౌకర్యాలు కూడా కల్పించలేని స్థితికి దిగజారింది అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వంఅ వ్యవస్థను గాడిలో పెడుతూ ప్రజా సంక్షేమం రక్షణ లక్ష్యంగా కృషి చేస్తుందన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ కు ఒక డ్రోన్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. డ్రోన్లను చూసి నేరాలు చేసేవారు పరుగులు పెడుతున్నారని అన్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తూ ఎవరైనా రాజకీయ నాయకులకు ఫోన్ చేస్తే వారికి సహకరించవద్దని హెూంమంత్రి సూచించారు . ప్రతి ఒక్కరు శక్తి యాప్ను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. ఫోక్సో చట్టం ను సమర్థవంతంగా అమలు చేసి నేరం చేసిన వారిని కఠినంగా శిక్షించేలా సాక్షాలను సేకరించడం జరుగుతుందని అన్నారు.

**ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ**

నేరాల నియంత్రణ కేసుల చేద నలో సీసీ కెమెరాలు పాత్ర కీలకమని అన్నారు. ప్రజలు తమ భద్రత కోసం కచ్చితంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నేర రహిత సమాజ నిర్మాణంలో సీసీ కెమెరాలు పాత్ర కీలకమని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయని రోడ్డు ప్రమాదాల నివారణ దొంగతనాల నియంత్రణ దొంగతనం జరిగిన సందర్భాల్లో నేరస్తుని ఆనవాళు గుర్తించేందుకు సీసీ కెమెరాలు పోలీసులకు మూడో నేత్రంల ఉపయోగపడతాయని అన్నారు. నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య మాట్లాడుతూ నందిగామలో కూడా త్వరలోనే సీసీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నేర నియంత్రణలో సీసీ కెమెరాలు పాత్ర కీలకమని వివరించారు.

**విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు మాట్లాడుతూ**



రాష్ట్రంలో తొలిసారిగా జగ్గయ్యపేటలో 508 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నట్లు తెలిపారు .ప్రతి గ్రామంలో ప్రతి సెంటర్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయటం జరిగిందని దానికి సహకరించిన దాతలకు అభినందనలు తెలిపారు. నేరం జరిగిన 24 గంటల్లోగా నిందితుని పట్టుకునేందుకు ఆధారాల సేకరణ కీలకంగా మారుతుందని అట్లాగే నిందితుని కదలికలు గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. విజయవాడలో ఇటీవలఐఫోన్ల చోరీ కేసును 24 గంటల్లో చేదించిన ఘటనను ఉదాహరణగా కమిషనర్ రాజశేఖర్ బాబు వివరించారు. నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం సహకారం ముఖ్యమైందని అందరూ ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటుకు సహకరించినందుకు కమిషనర్ రాజశేఖర్ బాబు మరొకరు కృతజ్ఞతలు తెలిపారు. సభలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దాతలను సన్మానించారు. సభలో నందిగామ ఆర్డీవో బాలకృష్ణ, ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని డీజీపీలు పోలీస్ శాఖ ఉన్నతాధికారులు, నందిగామ ఎసిపి తిలక్ జగ్గయ్యపేట సిఐ పి వెంకటేశ్వర్లు సర్కిల్ సిబ్బంది పలువురు నేతలు ప్రముఖులు పాల్గొన్నారు.జగ్గయ్యపేటకు విచ్చేసిన రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితకు ప్రఖ్యాత పుణ్యక్షేత్రాలైన పెనుగంచిప్రోలు తిరుపతమ్మ దేవస్థానం తిరుమలగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నుంచి వేద పండితులు విచ్చేసి వేద ఆశీర్వచనాన్ని అందించారు.

## రాష్ట్రంలో కళలకు పూర్వ వైభవం తీసుకొస్తాం

**-ఏప్రియల్ 4 న రాజమహేంద్రవరంలో అమరావతి చిత్రకళా వీధి ప్రదర్శన**

**-దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు 500 కి పైగా ప్రముఖ కళాకారులు నమోదు**

**-రాష్ట్రంలో సంస్కృతికి, కళలకి పునర్జన్మ**

**- కమిషన్ చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి**





రాజమహేంద్రవరం, మార్చి 27, మనం న్యూస్:ఆంధ్ర రాష్ట్రంలో కళలకు పూర్వ వైభవం తీసుకొస్తామని దానిలో భాగంగానే ఆంధ్రపదేశ్ రాష్ట్రంలో కళలకి కాలచి అయిన రాజమహేంద్రవరం నగరంలోని లాలా చెరువు రహదారి మార్గంలో "అమరావతి చిత్రకళా వీధి ప్రదర్శన" భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి (క్రియేటివిటీ అండ్ కల్చర్) కమిషన్ చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి తెలియ చేశారు.గురువారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో "అమరావతి చిత్రకళా వీధి ప్రదర్శన" గోడప్రతికను కల్చరల్ డైరెక్టర్ ఎమ్. మల్లిఖార్జున రావు తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ పి. తేజస్వి మాట్లాడుతూ, ఆంధ్రపదేశ్ రాష్ట్రంలో కళలకి తిరిగి పూర్వ వైభవం తీసుకుని రావడం లో ప్రముఖ కళాకారుల ప్రదర్శనలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర పర్యటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముందు సృజనాత్మకత మరియు సంస్కృతి కమీషన్ చైర్ పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన తరువాత ఈ ప్రతిపాదనలు వివరించడం జరిగిందన్నారు. దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో ప్రదర్శిస్తున్న వివిధ కళా ప్రదర్శనలను అధ్యానం చేసినట్లు తెలిపారు. గత రెండు దశాబ్దాల కర్ణాటక రాష్ట్రంలో చిత్ర కళా ప్రదర్శనలకు దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి రావడం జరిగిందన్నారు. అదే విధంగా రాష్ట్రంలో కూడా వివిధ సాంస్కృతిక కళా రీతులలో కూడిన వివిధ ప్రదర్శనల మెలి కలియకతో ప్రదర్శనా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏప్రియల్ 4 వ తేదీ శుక్రవారం లాలా చెరువు రహదారి మార్గంలో " అమరావతి చిత్ర కళా వీధి ప్రదర్శన" ను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికీ 500 కి పైగా పేర్లు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహణా ద్వారా వొచ్చే నిధులతో రాజమండ్రీ లోని దామెర్ల రామారావు ఆర్ట్ గ్యాలరీ ని అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.. భవిష్యత్తు ప్రతి ఏడాది ఈ వీధి ప్రదర్శన కొనసాగించడం జరుగుతుందని పేర్కొన్నారు. కల్చరల్ డైరెక్టర్ ఎమ్ మల్లిఖార్జున రావు మాట్లాడుతూ, ఈ ప్రదర్శనలో భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించే వారు ద్వారా వారి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

# అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నాం

### పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అంజిబాబు



భీమవరం మార్చి 27 మనం న్యూస్ :నియోజక వర్గం అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నామని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం పట్టణంలోని 5 వార్డులలో సుమారు రూ కోటి 2 లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయినేజీలకు గురువారం ఎమ్మెల్యే అంజిబాబు, రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి శంకుస్థాపనలు చేశారు. ముందుగా 34వ వార్డులో రూ 19 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైన్, 35వ వార్డు వంశీకృష్ణ నగర్లో 29.02 లక్షలతో సీసీ డ్రైన్, 36వ వార్డులో రూ 10 లక్షలతో సీసీ రోడ్డు, 37వ వార్డులో రూ 34 లక్షలతో సీసీ రోడ్డు, సీసీ డ్రెయిన్, 39వ వార్డు బైపాస్ రోడ్డులో రూ 10.10 లక్షలతో బీటీ రోడ్డుకు ఎమ్మెల్యే అంజిబాబు శంకుస్థాపన చేశారు. పట్టణంలోని అన్ని వార్డులోను సీసీ రోడ్లు, డ్రెయిన్లు అభివృద్ధి చేస్తున్నామని, మోడరన్ నియోజక వర్గంగా భీమవరాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు, వార్డు పెద్దలు, ఇన్ ఛార్జ్ లు, కార్యకర్తలు, అభిమానులు వీర మహిళలు పాల్గొన్నారు.

# గోరింటాడ ఉప సర్పంచ్ గా పార్సి రాజబాబు



పాలకొల్లు, మార్చి 27,మనం ప్రతి నిధి :పాలకొల్లు మండలం గోరింటాడ గ్రామ ఉప సర్పంచ్ గా టిడిపికి చెందిన పార్సి రాజబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన ఉప సర్పంచ్ పదవికి ఉప ఎన్నిక నిర్వహించారు. గతంలో పంచాయతీ ఎన్నికల సమయంలో ఉప సర్పంచ్ పదవి రెండున్నర సంవత్సరాలు చొప్పున ఇరువురు చేయాలనే ఒప్పందంతో ఉప సర్పంచ్ గా పనిచేసిన అయ్యప్ప తన పదవికి రాజీనామా చేయడంతో ఎన్నికను నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్ రాజబాబును మంత్రి రామానాయుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కోడి విజయభాస్కర్, గ్రామ సర్పంచ్ మండేల పావని, మండల త్రిమూర్తులు, పెరుమల్లు మన్మధరావు,, మండేల వేణుగోపాలరావు, పెరుమల్లు రోహిణి రావు, మందపాటి నాగేశ్వరరావు, కండిబోయిన సుబ్రహ్మణ్యం, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొని ఉప సర్పంచ్ ను అభినందించారు.

# జగ్గయ్యపేట ప్రభుత్వ హాస్పిటల్ నందు సదరన్ క్యాంపులో మెరుగైన సదుపాయాలు కల్పించాలి

### జగ్గయ్యపేటనియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు



జగ్గయ్యపేట మార్చి 27 మనం న్యూస్జగ్గయ్యపేట పట్టణంలోనీ ప్రభుత్వ హాస్పిటల్ నందు ఏర్పాటుచేసిన సదరన్ క్యాంపును వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పరిశీలించారు. దివ్యాంగులు, వృద్ధులు పడుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా చూశారు.ఎండాకాలంలో సమయం 11:00 గంటలు అవుతున్న సర్వర్ ప్రాబ్లం అని సదరన్ క్యాంప్ మొదలు కాకపోవటం పై అసంతృప్తిని వ్యక్తం చేశారు.వృద్ధులు వికలాంగులు వేసవికాలం ఎండ తాకిడికి ఇబ్బంది పడుతున్నారు అనిహాస్పిటల్ కి వచ్చిన దివ్యాంగులకు వృద్ధులకు సరైన మౌలిక సదుపాయాలు అందజేయాలని వైద్యశాల వైద్యులకు సూచించారు.ఈ సదరన్ క్యాంపు కి వచ్చిన దివ్యాంగులు వృద్ధులకు వీల్ చైర్లు ఏర్పాటు చేసి, కేవలం ఒక్క డాక్టర్ కాకుండా ఇద్దరు ముగ్గురు డాక్టర్ల తోటి ఉదయం 9 గంటల నుంచి 12 గంటల లోపల పూర్తయ్యేలాగా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యాడ్ మాజీ డైరెక్టర్ పింగళి నరసింహారెడ్డి, లింగగూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు బరిగెల నాగరాజు, పట్టణ యువజన విభాగ కార్యదర్శి గోట్టిపాల సురేష్, తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# తాడిపూడి గ్రామ ఉప సర్పంచ్ గా తమ్మారావు ఏకగ్రీవంగా ఎన్నిక



తాళ్లపూడి, 27 మార్చి (మనం న్యూస్ )తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామ ఉప సర్పంచ్ గా 10వ వార్డు మెంబెర్ పిట్టా తమ్మారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బి.సి మహిళ నేటి వరకు ఉపసర్పంచ్ గా పనిచేశారు. పంచాయతీ ఎన్నికల్లో ముందుగా జరిగిన ఒప్పందం ప్రకారం బి.సి. కి ఎస్సికి చేరో రెండున్నర సంవత్రాలు ఉప సర్పంచిగా చేయాలన్నది నిర్ణయం దీని లో భాగంగానే గురువారం ఆర్.ఓ ఆర్ శ్రావణ్ కుమార్ అద్వర్యం లో ఉపసర్పంచ్ ఎన్నిక పూర్తయింది. పిట్టా తమ్మరావు ఒక్కరే నామినేషన్ వేయటం తో ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. కార్యదర్శి భీమేశ్వరరావు, సర్పంచ్ నామా గోపాలం, పలువురు వార్డు మెంబెర్లు పాల్గొన్నారు. ఎన్నిక అనంతరం ఉపసర్పంచ్ గా దృవీకరిస్తూ తమ్మారావు కు ఎన్నికల అధికారి శ్రావణ్ కుమార్ పత్రాన్ని అంధ చేశారు.

### జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్, జగ్గంపేట గ్రామపంచాయతీ సంయుక్తంగా ఏర్పాటుచేసిన మజ్జిగ, చల్లటి మంచినీళ్ల చలివేంద్రం ప్రారంభించిన జ్యోతుల నవీన్.



జగ్గంపేట మార్చ్ 27: మనంన్యూస్. జగ్గంపేట స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్, జగ్గంపేట గ్రామపంచాయతీ సంయుక్తంగా ఏర్పాటు చేసిన మజ్జిగ, చల్లని మంచినీళ్ల చలివేంద్రం కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ జ్యోతుల నవీన్ చేతుల మీదుగా ప్రారంభించారు. విద్యార్థులకు, ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ వేసవికాలం రావడం ఎండ తీవ్రత పెరగడంతో ప్రతి ఒక్కరికి మజ్జిగ మంచినీళ్లు అందజేయాలని జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ చలివేంద్ర ఏర్పాటు చేయడం దీనికి జగ్గంపేట గ్రామపంచాయతీ సహాయ సహకారాల అందించడం అభినందనీయమని అన్నారు. అనంతరం ఈనెల 29వ తేదీన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జగ్గంపేట సెంటర్ టిడిపి జెండా స్థూపం నిర్మాణ కార్యక్రమాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, పాంద్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, జగ్గంపేట పంచాయతీ సెక్రెటరీ శివ, ఎంపీడీవో చంద్రశేఖర్, ఈఓఆర్డి భాస్కరరావు, బచ్చల సుధీర్, వేములకొండ జోగారావు, బదిరెడ్డి బాబి, కోడూరి సత్యనారాయణ, సందక శంకర్, కోడూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంగోల్లు ఉపసర్పంచ్ గా మెట్టెల పద్మావతి ఎంపిక

### అభినందించిన జగ్గయ్యపేట వైఎస్ఆర్ సీ పి ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు



జగ్గయ్యపేట మార్చి 27 మనం న్యూస్మంగోల్లు గ్రామ ఉపసర్పంచ్ గా మెట్టల పద్మావతి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. గురువారం జరిగిన ఎన్నికలలో మెట్టల పద్మావతి ఏకగ్రీవంగా ఎంపీ క కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూవైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు పద్మావతిని అభినందించారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు మెట్టెల వెంకటేశ్వర్లు వారి సతీమణి మెట్టెల పద్మావతి గ్రామ ఉప సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు.వత్సవాయి మండలం, మంగోల్లు గ్రామంలో గురువారం జరిగిన ఉప ఎన్నికలో గ్రామ ఉప సర్పంచ్ గా మెట్టెల పద్మావతి ఏకగ్రీవంగా ఎంపికైన సందర్భంగా వారిని గ్రామ సచివాలయం నందు అభినందించి, శాలువాతో జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బొల్లం కిరణ్, బొల్లం హనుమంతరావు, సింగార వెంకటేశ్వర్లు, గొట్టిపాటి వెంకటేశ్వర్లు, నెల్లూరి రాంబాబు, అన్నెపాక రవీంద్ర, షేక్ సైదులు, మార్కెట్ యాడ్ మాజీ డైరెక్టర్ పింగళి నరసింహారెడ్డి , తదితరులు పాల్గొన్నారు

# తిరువూరు లోమెగా పవర్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను , ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు లు

**మెగా రక్తదాన శిబిరం ప్రారంభించిన నేతలు భారీ సంఖ్యలో పాల్గొని స్వచ్చందంగా రక్తదానం చేసిన మెగా పవర్ స్టార్ అభిమానులు.**





తిరువూరు మార్చి 27 మనం న్యూస్తిరువూరు పట్టణం ఆర్య వైశ్య కల్యాణ మండపం నందు అఖిల భారత , చిరంజీవి యువత ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి కి అత్యంత సన్నిహితులు వేమూరి చంటి నేతృత్వంలో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను , తిరువూరు శాసన సభ్యులు కొలికపుడి శ్రీనివాసరావు లు హాజరయ్యారు. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వేడుకను పురస్కరించుకొని కేక్ కట్ చేసిన, అనంతరం మెగా రక్తదానం శిబిరాన్ని ప్రారంభించారు, మెగా అభిమానులు భారీ సంఖ్యలో స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.బి ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ మెగా కాంపౌండ్ నుండి వచ్చిన హీరోల జన్మదిన వేడుకల సందర్భంగా వేమూరి చంటి సేవా కార్యక్రమాలతో జన్మదిన వేడుకలు నిర్వహించడంపై హర్షం వ్యక్తంచేశారు. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ అభిమానులకు వారి జన్మదినం ఒక పండుగలా జరుపుకోవడమే కాకుండా సమాజానికి ఉపయోగపడే విధంగా రక్తదాన శిబిరాలు నిర్వహించడం మంచిపరిణామమని పేర్కొన్నారు.బి బిఈ కార్యక్రమంలో అఖిల భారత చిరంజీవి యువత నిర్వాహకులు కృష్ణ ప్రసాద్ , శ్యాం ప్రసాద్ , కృష్ణ ప్రసాద్ , జనసేన పార్టీ ఇంచార్జ్ చలమల శెట్టి రమేష్ , డా. తాళ్లూరి రామకోటేశ్వరరావు, డా.తాళ్లూరి రామారావు , విజయవాడ జనసేన నాయకులు డాక్టర్ కొండవీటి సంతోష్ కృష్ణ ,బిజేపి నాయకులు నంబూరి శ్రీనివాస్ , కృష్ణ ప్రసాద్ , రామ్ ప్రసాద్ , న్యాయవాది లింగినేని సుధాకర్ , రవీంద్ర , గాదెగుడెం సర్పంచ్ చెన్న శ్రీనివాస్ , వెల్ ఫిట్ సత్యనారాయణ , నల్లూరి శ్రీనివాసరావు , జొన్నాడ రంగారావు , టి. రామకోటేశ్వరరావు , అడపా శ్రీను , వెంకట కృష్ణ ,తోట రామకృష్ణ , పల్లెలపాటి రవి , రంగా నాగేంద్ర బాబు, ఆర్. సత్యనారాయణ , గుదే అన్వేష్ , గోపిశెట్టి తులసి ప్రసాద్ మెగా అభిమానులు, స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.

# సీఎం దృష్టికి పోలవరం నిర్వసితుల సమస్యలు

- సభలో నిర్వాసితుల సమస్యలు పై మాట్లాడిన మంత్రి గోపాల కృష్ణ..
- ముంపుకు గురవుతున్న గ్రామాలను 41.15 మొదటి కాంటూరు లో చేర్చాలి
- తొలగించిన వ్యక్తి గత ఆర్ అండ్ ఆర్ పరిహారం పేర్లు చేర్చాలి అని వినతి.
- సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు




కుక్కునూరు, మార్చి 27:.(, మనం న్యూస్ )-. చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్టు సందర్శనలో భాగంగా గురువారం నాడు ప్రాజెక్టు ప్రాంత నిర్మాణాన్ని పరిశీలించారు.ప్రాజెక్టు పరిశీలన అనంతరం ఏర్పాటు చేసిన సభలో కుక్కునూరు మండలం నిర్వాసితుల తరపున కుకునూరు జనసేన మండల ఉపాధ్యక్షులు మంత్రి గోపాలకృష్ణ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఇటీవల కాలంలో 41.15 కాంటూరు గ్రామాల్లో వ్యక్తగత పరిహారం జమ చేశారు. అందుకు నిర్వాసితుల తరపున ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మంత్రి గోపాల కృష్ణ సీఎం సభలో మాట్లాడుతూ ఆర్ అండ్ ఆర్ పరిహారం కోసం కొన్ని ఏళ్ళు ఎదురు చూసినం ,గత 5 సంవత్సరాలుగా రాలేదు.కూటమి ప్రభుత్వం అధికారం రాగానే,నిర్వాసితులు ఊహించకుండానే, మా ఖాతాలో 6 లక్షలు జమ చేసారు అందుకు నిర్వాసితుల తరుపున కృతజ్ఞతలు మంత్రి గోపాలకృష్ణ తెలిపారు. 2017 లో కూడా భూసేకరణలో భాగంగా పది రేట్లు పెంచి,పది లక్షలు ఇచ్చారు అని తెలిపారు. అలానే మా విలీన మండలంలో కట్ ఆఫ్ డేట్ 2017 గా నిర్ణయించి సర్వే చేసారు. ఒక్కరోజు తక్కువ ఉన్న పరిహారం నమోదు చెయ్యలేదు. అప్పుడు 18 సంవత్సరాలు నిండని వ్యక్తులకు ఇప్పుడు 25 సంవత్సరలు నిండి యువత కు పెళ్లిళ్లు కూడా చేసుకున్నారు.వారికి కూడా అందుకు మీరు దయతలచి, గ్రామాలు ఖాళీ చేసే నాటికీ వారికి కూడా పరిహారం మంజూరు చెయ్యాలి అని కోరారు.గత ప్రభుత్వం కాంటూరు తప్పుడు లెక్కలు చేసి ఇంకా మొదటి దశలో ముంపు గ్రామాలు ఇంకా మిగిలిన ఉన్నాయని, వాటిని మొదటి దశలో చేర్చాలి అని, భూ సేకరణ లో భాగంగా మిగిలిన భూములు ఉన్నాయని వాటికి కుడా పరిహారం ఇస్తే పునరావాస కాలనీలకు తరలి వెళ్తామని ,అలానే వరదలు కారణంగా జూన్ నెలలో ఉపాధి లేక వలస వెళితే నాన్ రెసిడెన్సీ జాబితా లో పొందుపరచడం వాళ్ళ పరిహారం అర్హత రాలేదు అని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి దృష్టి కి తీసుకుని వెళ్లారు. దీనికి అనుకూలంగా సీఎం చంద్రబాబు నాయిడు స్పందించి అనర్హత వచ్చిన జాబితాను నాన్ రెసిడెన్సీ పేర్లకు అర్హత ఉన్న వారికీ మరల పారదర్శకంగా పరిశీలన చేసి ఆర్ అండ్ ఆర్ పరిహారం వర్తింపజేయాలని అక్కడే ఉన్న కలెక్టర్ కు సూచించారు.ఈ సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరావు, జనసేన మండల అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్ నాయకులు కోటగిరి, ఉప సర్పంచ్ పిచ్చుక రాజు రమణ రాజు, పులి శ్రీను, డి.నరసింహ రావు, గుర్రం ఉదయ్, గాడిద రాంబాబు వెంకన్న రాయి రామయ్య, జనసేన నాయకులు చల్ల కోటి నాయుడు, ఆవుల శ్రీను, మద్దుల రఘవ నాయుడు, నూకల వినోద్ ధనస్వామి తదితరులు పాలొగొన్నారు.

# పిల్లల విషయంలో తల్లీతండ్రులు జాగ్రత్త పడాలి

### కొత్తపేట డిఎస్పీ సుంకర మురళీ మోహన్ ఈతకోట గ్రామంలోని జెడ్పిపాఠశాలలో అవగాహన సదస్సులో సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తత పై వివరణ.






రావులపాలెం మార్చి 27 మనం న్యూస్. పిల్లల పట్ల తల్లీ తండ్రులు శ్రద్ధ వహించి కంటికి రెప్పలా జాగ్రత్తలు తీసుకోవాలని కొత్తపేట డిఎస్పీ సుంకర మురళీ మోహన్ అన్నారు. మండల పరిధిలోని ఈతకోట గ్రామంలో గురువారం నాడు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో రావులపాలెం పోలీస్ వారు, ఈతకోట గ్రామ పంచాయతీ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యార్థుల తల్లీ తండ్రులకు పలు విషయాలపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ యొక్క సదస్సుకు కొత్తపేట డిఎస్పీ సుంకర మురళీ మోహన్ ముఖ్య అతిధిగా విచ్చేసి విద్యార్థులకు తల్లీ తండ్రులకు అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫోన్ యాప్లు ఇన్ స్ట్రాగ్రామ్, ఆన్ లైన్లో మోసాలు చేస్తున్న అజ్ఞానవ్యక్తుల వలలో పడకూడదన్నారు. ఇదే పనిగా కొంతమంది వ్యక్తులు అమాయక ప్రజలను మభ్య పెట్టి మోసానికి పాల్పడుతున్నారన్నారు. మద్యం, గంజాయి మత్తుకు బానిసలవున్నారని ఇటువంటి వ్యక్తులపై అప్రమత్తంగా ఉండి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. పిల్లలు బయటకు వెళ్లి ఏంచేస్తున్నారో తల్లీ తండ్రులు చూసుకుంటూ ఉండాలని కోరారు. సెల్ ఫోన్లు చెడు మార్గానికి కాకుండా మంచికి వినియోగించు కోవాలన్నారు. విద్యార్థులు అటు మీ జీవితాలు బాగుండాలని కోరుకునే తల్లీ తండ్రుల మాటలను ఇటు భవిష్యత్తు తీర్చిదిద్దే ఉపాధ్యాయల మాటలను గౌరవించాలన్నారు. ఆన్ లైన్, గంజాయి, క్రికెట్ బెట్టింగ్, ర్యాగింగ్, జూదం నేరాలు వంటి వాటికి దూరంగా ఉండాలని అవగాహనా కల్పించారు. అటువంటి వాటికీ ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. మీ పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించిన ర్యాగింగ్ చేసిన వెంటనే పోలీసులకు సమాచారం అందజేయలన్నారు. యువత భవిష్యత్తును నాశనం చేసుకోకుండా డ్రగ్స్ గంజాయిలాంటి వ్యసనాలకు బానిస కాకుండా దూరంగా ఉండాలన్నారు. చిన్న వయసులో వారికి మోటార్ బైకులు ఇవ్వరాదన్నారు, బండ్ల మీద ప్రయాణించేటప్పుడు ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రయాణించాలన్నారు, హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే పలు ప్రమాదాలు జరుగుతున్నారన్నారు. చూస్తుండగానే కుటుంబలో వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబం చిన్నభిన్నమైయ్యిపోయి చాలా నష్టపోయిన కుటుంబాలను సందర్భాలను కళ్ల ముందర చూస్తున్నామని దీనిపై అవగాహన పెంచుకుని నడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం టౌన్ సిఐ. ఎమ్.శేఖర్ బాబు, ఎస్సై.యన్ రాము, గ్రామ పంచాయతీ కార్యదర్శి మాడుగుల సుందర రామలక్ష్మణ శర్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వి కృష్ణారెడ్డి, పాఠశాల చైర్మన్ పిప్పర రమేష్, గ్రామపెద్దలు మహిళలు తదితరులు.

# స్టాంపులను అధిక ధరలకు విక్రయిస్తున్న స్టాంపు వెండర్లు



మైలవరం మార్చి 27 మనం న్యూస్: స్థానిక రిజిస్ట్రేషన్ కార్యాలయం సమీపంలోని కొందరు స్టాంప్ వెండర్లు రూ.10 స్టాంపును రూ.30, రూ.20 స్టాంపును రూ.80, రూ.50 స్టాంపును రూ.100కు, రూ.100 స్టాంపును రూ.200లకు అధికంగా అమ్ముతున్నట్లు వినియోగదారులు తెలుపుతున్నారు. ప్రభుత్వం ద్వారా స్టాంపు వెండర్లకు సరఫరా చేసిన స్టాంపులను నిర్దేశించిన ధరల కన్నా పెద్ద మొత్తంలో స్టాంపు వెండర్లు అమ్మి వినియోగదారులను మోసగిస్తున్నారని, వీరిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# సరికొత్త రూపులో క్లాసిక్ 650



గాంధీనగర్ మార్చ్ 27 మనం న్యూస్: మిడ్-సైజ్ మోటార్సైకిల్ విభాగంలో ప్రపంచ అగ్రగామి రాయల్ ఎన్ఫీల్డ్, క్లాసిక్ 650ని భారతదేశంలో రూ.3,37,000 నుంచి ప్రారంభమయ్యే ధరలో విడుదల చేసింది. క్లాసిక్ శ్రేణి వారసత్వంపై తయారైన క్లాసిక్ 650, కాలాతీత సౌందర్యం, ఆధునిక డిజైన్ సూచనలు, అధునాతన హస్తకళను మోటార్సైక్లింగ్ శాశ్వత స్ఫూర్తితో సంపూర్ణంగా మిళితం చేస్తుంది. క్లాసిక్ 650 ఆవిష్కరణ గురించి ఐషర్ మోటార్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు రాయల్ ఎన్ఫీల్డ్ సీఈఓ బి గోవిందరాజన్ మాట్లాడుతూ, క్లాసిక్ డీఎన్ఏని ఇష్టపడేవారికి, ఇది మరింత శక్తిని, బహుముఖ ప్రజ్ఞను కోరుకునే వారికి మరింత ఆకాంక్షాత్మక ఎంపికగా చేస్తుందని అన్నారు. క్లాసిక్ 650తో, మోటార్సైకిళ్లను నిర్మించడం మాత్రమే కాదు.. రాబోయే తరాలకు స్వచ్ఛమైన మోటార్సైక్లింగ్ సారాన్ని కాపాడుతున్నామని పేర్కొన్నారు.

# సాయిరెడ్డి చెరువును పునరుద్ధరించనున్న అమెజాన్




గాంధీనగర్ మార్చ్ 27 మనం న్యూస్: హైదరాబాద్ సమీపంలో ఉన్న సాయిరెడ్డి చెరువు వద్ద అమెజాన్ ఇండియా చేపట్టిన పునరుద్ధరణ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత చెరువు నీటి పరిమాణాన్ని మూడు రెట్లు పెరుగుతుందని భావిస్తున్నారు. స్థానిక పర్యావరణ సంస్థ సే ట్రీస్తో కలిసి పనిచేస్తూ, ప్రతి సంవత్సరం కమ్యూనిటీ, పౌర వినియోగం కోసం దాదాపు 300 మిలియన్ లీటర్ల నీటిని నింపాలని అమెజాన్ యోచిస్తోంది. ఇది స్థానిక సమాజానికి ప్రయోజనం చేకూరుస్తుంది. ఒకసారి పూర్తయిన తర్వాత, ఈ ప్రాజెక్ట్ 2027 నాటికి భారతదేశంలోని సమాజాలకు ఉపయోగించే దానికంటే ఎక్కువ నీటిని తిరిగి ఇచ్చే ప్రణాళిక వైపు అమెజాన్ పురోగతి సాధించడంలో సహాయపడుతుంది.

మనం

శుక్రవారం 28 - 03 - 2025

## మరణానంతరం దేహాన్ని దానం చేసిన ఆదర్శ ప్రాయుడు డాక్టర్ కూరేళ్ళ సుబ్బాచారి



హనుమాన్ జంక్షన్:మార్చి 27 మనం న్యూస్ హనుమాన్ జంక్షన్ మానవతా స్వచ్ఛందసేవా సంస్థ ద్వారా మరణానంతరము దేహ దానము చేసిన వారి సంఖ్య 7 చేరింది, గురువారం ఏలూరు రోడ్ లోని మానవతా కార్యాలయంలో జరిగిన సమావేశంలో మానవతా పూర్వ అధ్యక్షుడు,డైరెక్టర్ , వెటర్నరీ డాక్టర్ అయిన కూరేళ్ల సుబ్బాచారి మరణానంతరము తన దేహాన్ని దాన చేయనున్నట్లు ధ్రువపత్రాలను మానవతా సెంట్రల్ కమిటీ సభ్యులు ఆలపాటి నాగేశ్వరరావు ద్వారా ఏలూరు గవర్నమెంట్ మెడికల్ కాలేజీకి అందించారు, మానవతా హనుమాన్ జంక్షన్ శాఖ నుండి గతంలో ముగ్గురు డైరెక్టర్లు, పూర్వాధ్యక్షులు అయిన మారుబోయిన కోటేశ్వరరావు,సూర్య నాగమణి దంపతులు, పొట్లూరి వెంకట శేషాచలం రమాకుమారి దంపతులు, వడ్డి రాజేశ్వరరావు,రాధా కుమారి దంపతులు మరణానంతరము దేహాలను దానం చేస్తున్నట్లుగతంలోనే ప్రకటించారు.ఐదుగురు ఏలూరు గవర్నమెంట్ మెడికల్ కాలేజీకి, ఇద్దరు ఆశ్రం మెడికల్ కాలేజీకి అందించారు.ఈ విషయంలో ఎన్నో మానవతా శాఖలకు ఆదర్శంగా ఉన్న హనుమాన్ జంక్షన్ శాఖను ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా మానవతా సెంట్రల్ కమిటీ చైర్మన్ ఆలపాటి నాగేశ్వరరావు అభినందించారు.ఈ కార్యక్రమంలో పలువురు మానవత డైరెక్టర్లు, సభ్యులు పాల్గొన్నారు. వీరంతా మరణానంతరం తన దేహాన్ని దానం చేసి ఆదర్శంగా నిలిచిన డాక్టర్ కూరేళ్ళ సుబ్బాచారిని అభినందించారు.

## గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ జన్మదిన వేడుకలు



పాలకొల్లు, మార్చి 27,మనం ప్రతినిధి :మెగాస్టార్ చిరంజీవి తనయుడు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ జన్మదిన వేడుకలు పాలకొల్లు పట్టణ చిగ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ జన్మదిన వేడుకలురు,పవన్ యువత ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరిగాయి.పూలపల్లి లోని సీ వి ఎన్ ఆర్, ఎల్ ఎన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే వృద్ధుల ఆశ్రమంలో రామ్ చరణ్ బర్త్ డే కేక్ కట్ చేసి వృద్ధులకు ఫ్రూట్స్ బిస్కెట్స్ పంపిణీ చేసి అనంతరం వారికి భోజన సదుపాయం ఏర్పాటు చేశారు రాష్ట్ర చిరంజీవి యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి తులా రామలింగేశ్వర రావు ఆధ్వర్యంలోఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు శిడగం సురేంద్ర చిరంజీవి యువత ఆచంట చరణ్ దీపు, రామాయణం మణికంఠ,సాధనాల దుర్గబాబు, బిట్టా లక్ష్మీనారాయణ, చేబ్రోలు కృష్ణమోహన్,కొమ్ములు దినేష్, విన్నకోట గోపి,సాంబ, కోట్ల నవీన్,పినిశెట్టి శ్రీను,రాపాక నందియ్య,మల్లిపూడి జగదీష్, భాను,సాయి తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం మమ్మల్ని నమ్మించి మోసం చేసింది

**- అంటున్న ప్రజలు**

ఉండి మార్చి 27 (మనం న్యూస్ )కూటమి ప్రభుత్వం వచ్చిన 10 నెలలకే ప్రజలు పూర్తి వ్యతిరేకిత చూపిస్తున్నారు కూటమి హామీ ఇచ్చిన పథకాలు చాల వరకు అమలులోకి రాకపోవడమే దీనికి ప్రధాన కారణం మమ్మల్ని నమ్మించి ఓట్లు వేయించుకున్నారు ఇప్పుడు ఎవర్ని అడగాలో కూడా తెలియడం లేదు అంటున్న ప్రజలు తల్లి కి వందనం వస్తుంది అంటూ ప్రతి తల్లి చాల ఆశగా 10 నెలలు గడిపింది ప్రభుత్వం కూడా తల్లికి వందనం అంటూ 10 నెలలు గడిపేసింది యువత ఉద్యోగాలు లేక నిరుద్యోగభృతి అయినా వస్తుంది అని ఎదురుచూస్తున్నారు ప్రతి స్త్రీ చేయూత సాయం కోసం ఎదురుచూస్తుంది వాలంటీర్ల ఉన్నప్పుడు ఏదైనా సరే మా దగ్గరకు వచ్చి అడిగేవాళ్ళు ఇప్పుడు మమ్మల్ని ఏ విషయంపైనా అవగాహన అనేది కల్పించేవాళ్ళు కూడా లేరు ప్రభుత్వం మాకు ఇచ్చిన హామీలు అని ఎప్పుడు అమలుచేస్తుందా అని ఎదురుచూస్తున్నాం అని ఒక తల్లి తన భాధను వ్యక్తం చేసుకుంది . ఎన్నికలముందు వాలంటీర్ల వ్యవస్థ కొనసాగిస్తామని, వారికి జీతాలను కూడా రెట్టింపు చేస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు ఆ వ్యవస్థపై స్పందించడం లేదు అంటూ ప్రజలు వారి భవనాలు తెలియజేస్తున్నారు . ఇది ఇలా ఉండగా ప్రజలలో ఐక్యత లేకుండా కుల కక్షలు మతకలహాలు ఈ ప్రభుత్వంలో ఎక్కువగా ఉంటున్నాయి దీనికి కారణం డిప్యూటీ సిఎమ్ పవన్ కళ్యాణ్ సనాతనధర్మం అని ప్రతి సమావేశం లో మాట్లాడటం వాళ్ళ కొంతమంది యువత లో ఎప్పుడూలేని క్రూరత్వం అనేది వారిలో ఏర్పడుతుంది దీని వాళ్ళ మాత కలహాలు ఎక్కువైపోయాయి ఎన్నడూ లేని కుల మాత వర్ణ పిచ్చి, కుల రాజకీయాలు అనేవి ఇప్పుడు యువతలో ఈ ప్రభుత్వంలో ఉన్నాయి అని ప్రజలు అంటున్నారు . మన దేశానికి ఉన్న ఆయుధం ఐక్యత అలాంటి ఐక్యత భావం కూటమి ప్రభుత్వం వాళ్ళ ప్రజలలో ఉండడం లేదు . ఇదంతా ఒకటయితే రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్రం నుంచి అప్పు తీసుకువస్తున్నారు కానీ అభివృద్ధి అనేది ఎక్కడ అంటూ ప్రజలు వాపోయారు

## మండల స్థాయి శిక్షణ కార్యక్రమం

**పాల్గొన్న వివోఏలు ఎన్యుమినేటర్స్.**



రావులపాలెం మార్చి 27 మనం న్యూస్. 2025-2026 సంవత్సరం ఎస్ హెచ్ జి సభ్యులకు వార్షిక అప్పులు, జీవనోపాదుల ప్రణాళిక తయారీపై మండల స్థాయి శిక్షణ కార్యక్రమం రావులపాలెం మండల మహిళా సమాఖ్య కార్యాలయం నందు జరిగినది. ఈ కార్యక్రమంలో వివోఏలు, ఎన్యుమినేటర్స్ పాల్గొన్నారు. గత 25 సంవత్సరాలుగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా పేదల సంస్థలను ఏర్పాటు చేసి పేదరిక నిర్మూలన వివిధ కార్యక్రమాలను చేపట్టడం జరిగినది. మహిళలు స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉండి ఇప్పటి వరకూ తీసుకున్న అన్ని రకాల ఋణాలు (బ్యాంక్, స్త్రీనిధి, ఉన్నతి,సి ఐ ఎఫ్ అంతర్గత అప్పులు) సద్వినియోగం చేసుకున్న వివరాలు సేకరణ, ఎస్ హెచ్ జి మహిళలు లేదా వారి కుటుంబ సభ్యులు 2025-26 ఆర్థిక సంవత్సరంలో వారు చేపట్టబోయే జీవనోపాధి, ఆదాయాభివృద్ధి కార్యక్రమాలకి ఎంత అవసరం, ఎప్పుడు అవసరం అనే విషయాలు ఈ సర్వే ద్వారా సేకరణ జరుగుతుందని, ఈ శిక్షణా కార్యమాన్ని రాష్ట్ర పర్యవేక్షకులు సెర్ప్ డైరెక్టర్ బి శ్రీనివాసులు హెచ్ డి (మానవ అభివృద్ధి విభాగం) సందర్శించి ఈ సర్వే సెర్ప్ సీఈఓ వారు ప్రతిష్టాత్మకంగా బావిస్తున్నందున చిత్త చుద్ధితో చేయాలని చూసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా హెచ్ డి యాంకర్ పర్సన్ ఎంవీఎల్ కుమారి , ఏపీఎం అలివేలు మంగమ్మ , సీసీ విజయ్, వి ఓ ఏ లు, ఎన్యుమినేటర్స్ పాల్గొన్నారు.

## సోమరాజు కు శుభాకాంక్షలు తెలిపిన సుబ్రహ్మణ్య స్వామి

అమలాపురం మార్చి 27 మనం ప్రతినిధి స్నహశీలి నిరాడబరుడు మితభాషి శ్రీ సత్యసాయి సేవా సంస్థ సభ్యులు మరియు సుబ్రహ్మణ్యేశ్వర టెక్స్ టైల్స్ అధినేత వూటుకూరి సోమరాజు పుట్టినరోజు సందర్భంగా ఆయన అన్నయ్య మాజీ మండలాద్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు వూటుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మరియు ఆయన తనయుడు వూటుకూరి వీరబ్రహ్మం(బాబీ) కోడలు గీతిక ,తో బాటుగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి చెల్లాయి జాన నాగేశ్వరి సోమరాజు కి చిరు సత్కారం చేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మాట్లాడుతూ ఇటువంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆశీర్వదించారు. అందరికీ సోమరాజు కృతజ్ఞతలు తెలియజేశారు



## పులిదిండి ఉపసర్పంచ్ ఎన్నికల్లో టీడీపీ అడ్డదారులు

**నైతిక విలువలు వదిలేసిన టిడిపి పెద్దలు,**

ఆత్రేయపురం మార్చి 27 మనం న్యూస్. విలువలు విశ్వాసనీయత కు వైఎస్ఆర్సిపి పార్టీ కట్టుబడి ఉంటుందని, మానవ జీవితంలో విలువలు అనేవి చాలా ముఖ్యమని నేడు ఆత్రేయపురం టిడిపి నాయకులు విలువలు విశ్వాసనీయతకు తిలోదకాలు ఇచ్చి అడ్డదారుల్లో ఉప సర్పంచ్ పదవిని దక్కించుకోవడం సిగ్గుచేటని ఆత్రేయపురం మండలం వైఎస్ఆర్సిపి కన్వీనర్ కనుమూరి శ్రీనివాస రాజు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని పులిదిండి గ్రామ ఉప సర్పంచ్ రాజీనామా తో ఉప ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, ఈ పంచాయతీ ఉప ఎన్నిక అనివార్యం అయ్యింది. గతం లో సర్పంచ్, ఉప సర్పంచ్ రెండింటిని వైఎస్ఆర్సిపి కైవసం చేసుకుంది అప్పుడు ఉప సర్పంచ్ పదవి చిన్నం బేబీ, మావుళ్ళ శ్రీనివాస్ రావు అను ఇరువురికి కావాలని పట్టుబట్టడంతో జెంటిల్మెన్ ఒప్పందం ప్రకారం మొదటి రెండున్నర సంవత్సరాలు చిన్నం బేబీ తదుపరి రెండున్నర సంవత్సరాలు మావుళ్ళ శ్రీనివాసరావు కి ఒప్పందం చేశారు. అనుకున్న ఒప్పందం ప్రకారం చిన్నం బేబీ పదవీకాలం పూర్తి కావడంతో ఆమె పదవికి రాజీనామా చేయగా ఉప ఎన్నికల నేపథ్యంలో ఈ పదవి ఇదే పార్టీ వార్డు మెంబర్ అయినటువంటి మావుళ్ళ శ్రీనివాస్ కి ఒప్పందం ప్రకారం ఇవ్వాలి గనుక



గురువారం ఉదయం ఎన్నికలు కావడంతో వైఎస్ఆర్సిపి కి చెందిన కనుమూరి సూర్య సుందర సీతకుమారి ఇంటి వద్ద వైఎస్ఆర్సిపి నాయకులు వార్డ్ మెంబెర్స్ సమావేశం ఏర్పాటు చేసుకొని మావుళ్ళ శ్రీనివాసరావు ను ఉప సర్పంచ్ గా ఎన్నుకొని గ్రామపంచాయతీకి వెళ్లి నామినేషన్ ప్రక్రియ పూర్తి చేసుకున్నరు. తర్వాత మావుళ్ళ శ్రీనివాసరావును టిడిపి పెద్దలు మధ్యపెట్టి మండలానికి చెందిన ముదునూరి గబ్బర్ సింగ్ ముల్లపూడి భాస్కరరావు కనుమూరి రామలింగరాజు కరుటూరి నరసింహారావు టిడిపి కండువాను మావుళ్ళ శ్రీనివాసరావుకు కప్పి టిడిపి పార్టీ ఉపసర్పంచిగా ప్రకటించుకోవడం సిగ్గుచేటని, విలువలు విశ్వాసనీయత లేని నాయకులు ఈరోజు ఈ పార్టీ రేపు మరో పార్టీకి వెళ్లారని గ్యారెంటీ ఏంటని అది టిడిపి నాయకుల వెహికల్స్ వదిలేస్తున్నామని శ్రీనివాస్ రాజు పేర్కొన్నారు. అంతే కాకుండా తమ పార్టీ విలువలు పాటిస్తూనే ఉందని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు తో పాటు అన్ని వర్గాల ప్రజలు తమతో ఉన్నారని ఈరోజు నాయకులు పార్టీ మారినంత మాత్రాన ప్రజలు మారలేదని వీరికి రాబోయే రోజుల్లో ప్రజలే గట్టిగా బుద్ధి చెప్తారు అనడంలో సందేహం లేదని శ్రీనివాసరాజు పేర్కొన్నారు. ఎన్నిక వరకు తమ పార్టీలో ఉండి ఎన్నిక ముగిసిన వెంటనే వేరే పార్టీ కండువా కప్పుకోవడం తల్లి పాలు తాగి తల్లి రొమ్ము గుద్దినట్టు కాదా అని వాపోయారు. నిన్నటి వరకు మాతో తిరిగి, నేటి నుంచి మీతో అంటే ప్రజలు నవ్వుకుంటారని ఏద్దేవా చేసారు. జరిగిన పరిణామాలన్నీ ప్రజలు గమనిస్తున్నారని వారు తెలిపారు. రాబోయే రోజుల్లో మా పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మా నాయకుడు జగ్గిరెడ్డి అండదండలు తో పార్టీ ని మరింత బలోపేతం చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కనుమూరి సూర్య సుందర సీత కుమారి, మాజీ ఉప సర్పంచ్ చిన్నం బేబీ, వార్డ్ సభ్యులు పెరవలి రాంబాబు, విప్పర్తి నాగేశ్వరావు పాల్గొన్నారు.

## హెూం మంత్రి పర్యటన కు అధికార పార్టీ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం, కూటమ పార్టీ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభానులకు అందని ఆహ్వానం




జగ్గయ్యపేట మార్చి 27 మనం న్యూస్ హెూం మంత్రి వంగలపూడి అనిత పర్యటన సందర్భంగా అధికార పార్టీ జిల్లా అధ్యక్షులు అయిన నెట్టెం రఘురాం, కూటమిలోని జనసేన జిల్లా పార్టీ అధ్యక్షులు అయిన సామినేని ఉదయభానులకు ఆహ్వానం లేకపోవడంపై నియోజకవర్గంలో చర్చ జరుగు తోంది. పట్టణంలో సీసీ కెమెరాల ప్రారంభోత్సవం కోసం శుక్రవారం రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడిఅనిత, రాష్ట్ర డి జి పి హరీష్ కుమార్ గుప్తా లు పట్టణానికి విచ్చేసిన కార్యక్రమంలో అధికార పార్టీకి చెందిన



తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి నెట్టెం రఘురాం కు ఆహ్వానం అంద లేదనే మాట ఆయన అభిమానులను తీవ్రంగా కలచివేస్తోంది. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రకటించిన ఆహ్వానాలలో నెట్టెం రఘురాం పేరు లేకపోవడంతో కొందరు ఈ విషయాన్ని బుధవారమే చర్చకు తెరలేపిన అధికార కార్యక్రమం కాబట్టి ప్రోటోకాల్ ప్రకారం దానిలో పేరు లేదని మరికొందరు వాదించారు. రాష్ట్ర హెూం మంత్రి స్వయంగా విచ్చేస్తున్న పార్టీ మాజీ మంత్రి ,జిల్లా అధ్యక్షునికి మర్యాదపూర్వకంగా కూడా తెలుగుదేశం పార్టీ నేతలు ఆహ్వానం పలకకపోవటంపై నియోజకవర్గంలో తెలుగుదేశం వర్గాల్లో గురువారం చర్చనీయాంశంగా మారింది. మాజీ మంత్రిగా తెలుగుదేశం పార్టీ జగ్గయ్యపేటలో విజయం సాధించడమే లక్ష్యంగా తన సీటును సైతం త్యాగం చేసి తెలుగుదేశం పార్టీని మరలా గెలిపించిన నెట్టెం రఘురామ్ ను రాష్ట్ర హెూం మంత్రి వస్తున్న సందర్భంలో కూడా ఆహ్వానించలేదనే మాట తెలుగుదేశం లోని ఒక వర్గం నేతలు అంతర్గతంగా చర్చించుకుంటున్నారు. ఇది ఇలా ఉంటే కూటమి ప్రభుత్వమని అంతా కలిసే ఉంటామని చెబుతూ రాష్ట్ర హెూం మంత్రి వస్తున్న పర్యటనకు జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను కు ఆహ్వానం లేకపోవడం కనీసం మర్యాదపూర్వకంగా కూడా చెప్పకపోవడాన్ని జనసేన కార్యకర్తలు నేతలు తప్పుపడుతున్నారు. ముద్రించిన ఫ్లెక్సీలలో సైతం జనసేన జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను ఫోటో లేకపోవటాన్ని వారు ప్రశ్నిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడి ఆహ్వానించని వారు కూటమిలోని మరో పార్టీ అధ్యక్షుని ఎలా ఆహ్వానిస్తారులే అనే మాట వ్యంగంగా వినిపిస్తోంది. పట్టణంలో గత కొద్ది కాలంగా అధికార పార్టీలోనూ కూటమి పార్టీ అయినా జనసేన లోను అంతర్గతంగా వినిపిస్తున్న మాటలు కూటమిలోని ఐకమత్యత మేడిపండు సామెతను గుర్తు చేసేలా ఉందనే మాటలు వినిపిస్తున్నాయి.

## తెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తున్న సీనియర్ తెలుగు అధ్యాపకులు నల్లా నరసింహమూర్తి, , బి .బాబురావు లకు ఘన సన్మానం



అమలాపురం మార్చ్ 27 మనం ప్రతినిధి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో జరుగుతున్న స్పాట్ వాల్యూషన్ క్యాంపులో భాగంగా తెలుగు వాల్యూషన్ ముగింపు సభ ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా తెలుగు భాషాభివృద్ధికి తెలుగు సాహిత్యానికి నిరంతరం నాలుగు దశాబ్దాలుగా అంకితభావంతో కృషి చేస్తున్న బట్టుపాలెం ఏ.వీ.ఎస్. ఎన్. జూనియర్ కళాశాల సీనియర్ తెలుగు అధ్యాపకులు, ప్రముఖ కవి ,రచయిత నడకకవి నల్లా నరసింహమూర్తిని మండపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలుగు అధ్యాపకులు బి. బాబురావు లను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి, స్పాట్ వేల్యూషన్ క్యాంప్ ఆఫీసర్ వనుము సోమశేఖర రావు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వనుము సోమశేఖర రావు ను తెలుగు అధ్యాపకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసింహమూర్తి నాలుగు దశాబ్దాలుగా తెలుగు సాహిత్యానికి, తెలుగు భాష అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న అక్షర శ్రామికుడు అని అన్నారు. 1975 సమతా రచయితల సంఘంలో ఆయనతో పాటు తాను కూడా కవిత్వం, వ్యాసాలు రాసినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నల్లా నరసింహమూర్తి బాబురావు లు చేసిన కృషిని సాహిత్య సేవను పలువురు వక్తలు కొనియాడారు. నల్లా నరసింహమూర్తి ని బి.హెచ్. ధన్వంతరి సభకు పరిచయం చేయగా బాబురావును ప్రభాకర్ రావు పరిచయం చేశారు ఈ కార్యక్రమంలో కొత్తపేట ప్రిన్సిపాల్ లక్ష్మణరావు, రాయవరం ప్రిన్సిపాల్ ఎం. రామారావు, జెన్. టు అధికారి అడబాల శ్రీనివాసరావు ,కోడింగ్ అధికారి స్వర్ణ కుమార్, తెలుగు అధ్యాపకులు దడాల శ్రీనివాస్, మంగం శ్రీనివాసరావు , బి. ఎస్. ఎన్. ప్రభాకర్ రావు , కె.గంగాధర్ , జిల్లెల్ల రాజబాబు, ఆకొండి ధన్వంతరి, జి .పార్వతీదేవి, , ఎన్ .స్వర్ణకుమారి, పి. రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు తమ భూములను ఫార్మర్ రిజిస్టర్ పోర్టల్ నందు నమోదు చేసుకోవాలి



తాళ్లపూడి, 27 మార్చి (మనం న్యూస్ )తాళ్ళపూడి మండలంలోని భూములు కలిగిన సొంత రైతులంతా తమ భూములు కలిగిన గ్రామాలలోని రైతు సేవా కేంద్రాలలో ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ నందు తమ ఆధార్, పొలం పాస్ బుక్, ఆధార్ కు లింక్ అయిన ఫోన్ నెంబరు గల ఫోన్ తీసుకుని వెళ్ళి మార్చి 31 వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ పూర్తి చేయించు కోవాలని మండల వ్యవసాయాధి కారిణి రుచిత తెలిపారు. మండలం లో మొత్తం 6163 మంది పీఎం కిసాన్ పోర్టల్ నందు నమోదు అవ్వగా 4625 మంది ఫార్మర్ రిజిస్ట్రీ నందు తమ పేర్లు రిజిస్ట్రేషన్ చేయించు కున్నారు. మండలం లోని అన్ని రైతు సేవా కేంద్రాలలో ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ నందు రిజిస్ట్రేషన్ చేయటం జరుగుతోంది కనుక ఇంకనూ మిగిలిన రైతులంతా త్వరితగతిన రైతు సేవా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేయించు కోవలసిందిగా కోరుతున్నాము.

## కాట్రేనికోన ఎం.పి. పి గా కోలాటి సత్యవతి ఎన్నిక



కాట్రేనికోన, మార్చి 27 మనం న్యూస్ కాట్రేనికోన ఎంపీపీ గా పల్లం 2 ఎంపీటీసీ కోలాటి సత్యవతి సత్యం గురువారం ప్రమాణస్వీకారం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఎన్నిక కార్యక్రమం ఎంపీడీవో ఎస్ వెంకటాచలం ఆధ్వర్యంలో నిర్వహించగా, ప్రత్యేక అధికారి వెంకట్రావు సత్యవతితో ప్రమాణస్వీకారం చేయించారు. మండలంలో మొత్తం 21 ఎంపీటీసీలకు గాను, ఒకరు రాజీనామా చేయగా మాజీ ఎంపీపీ ఇటీవల మరణించారు. మిగిలిన 19 మంది ఎంపీటీసీ సభ్యుల్లో ముగ్గురు తెలుగుదేశం పార్టీ వారితో సహా , ఇద్దరు వైకాపా అసమ్మతి వర్గం ఓటింగ్ లో పాల్గొనలేదు.14 మంది ఎంపీటీసీ సభ్యులు సత్యవతికి అనుకూలంగా చేతులు పైకి ఎత్తే విధానంలో ఓటు వేశారు. కాట్రేనికోన ఎస్సై అవినాష్ ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసుల భద్రత మధ్య ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు.అభినందనలు తెలిపిన పొన్నాడనూతన ఎంపీపీగా ఎన్నికైన కోలాటి సత్యవతి సత్యం ను మాజీ శాసనసభ్యులు పొన్నాడ సతీష్ కుమార్, పితాని బాలకృష్ణ అభినందనలు తెలియజేశారు. జడ్పిటిసి సభ్యులు నేల కిషోర్ కుమార్, దొరబాబు, కోలాటి సత్యం గంటి వెంకట సుధాకర్, నల్లా నరసింహమూర్తి, నాతి సత్యనారాయణ, ఏడిద సుబ్బు, ఏడిద చక్రం, సూరిబాబు ,నడింపల్లి సందీప్, అక్కల శ్రీధర్, మోకా చంద్ర నాగరత్నం,బీర ధనుంజయ, జి .గుణవేణుకుమార్,జగడం బాలయోగి, కాశి హనుమంతరావు, జగడం బాలయ్య, జి టి, సూర్య ప్రకాష్, శ్రీనివాసరావు, రాంబాబు, వీరబాబు, పి.వీర బాబ్జి, వీరస్వామి, మల్లాడి ఆదినారాయణ, సత్యనారాయణ తదితరులు అభినందనలు తెలియజేసిన వారిలో ఉన్నారు.

## పోలేరమ్మ జాతరలో మహిళలతో అశ్లీల నృత్యాలు



యు. కొత్తపల్లి మార్చి 27 (మనం న్యూస్) మూలపేట గ్రామంలో పోలేరమ్మ జాతరలో బుధవారం అర్ధరాత్రి మహిళలతో ఆశ్లీల నృత్యాల ప్రదర్శనలు జరిగాయి దైవభక్తి చాటున గ్రామా దేవతల జాతరలలో ఆశ్లీల నృత్యాలు నిర్వహిస్తుండడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్లీల నృత్యాలను నివారించవలసిన నాయకులే దగ్గరుండి కార్యక్రమాలు నిర్వహించడం విడ్డూరంగా ఉందని పలువురు అంటున్నారు జాతర సమయాలలో గ్రామాలకు పనికొచ్చే విధంగా కార్యక్రమాలు చేయాలి తప్ప యువత తప్పు దోవ పట్టేటే విధం గ్రామాలలో అసాంఘిక కార్యక్రమాలు చేపట్టకూడదని పలువురు అభిప్రాయపడ్డారు మరికొన్ని రోజుల్లో గ్రామాలలో జరగనున్న జాతరలో ఆస్లీల నృత్యాలు జరగకుండా చూడాలని పలువురు పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నారు ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడవలసిన పోలీసు వారు పట్టించుకోకుండా ఉండడంతో పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి

## ఎలమంచిలి ఎంపీపీని చేజిక్కించుకునేందుకుతెదేపా వ్యూహం రచన

పాలకొల్లు, మార్చి 27,మనంప్రతినిధి :ఎలమంచిలి మండల ప్రజా పరిషత్ అధ్యక్ష పదవిని చేజిక్కించుకునేందుకు తెలుగుదేశం పార్టీ వ్యూహ రచన చేపట్టినట్లు తెలిసింది. ఇప్పటికే పాలకొల్లు టిడిపి నాయకులు రంగంలోకి దిగి పావులు కదుపుతున్నట్టు తెలిసింది. మేడపాడు ఎంపీటీసీ దేగల సూర్యప్రభ ఇప్పటికీ వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీ లో జరిగిన విషయం తెలిసిందే. గురువారం జరగాల్సిన ఎంపీపీ ఎన్నిక శుక్రవారం వాయిదా పడిన విషయం తెలిసిందే.మరో నలుగురు ఎంపీటీసీలు కలిస్తే ఎంపీపీ పదవి సులువుగా ఛేజిక్కించుకోవచ్చని తెదేపా వ్యూహరచన చేస్తున్నట్లు సమాచారం. వైసీపీ నేతలు కూడా వైసిపి పదవిని చేజార్చుకోకుండా కాపాడుకోవడానికి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనాప్పటికీ ప్రతిష్టాత్మకంగా మారిన ఎలమంచిలి ఎంపీపీ పదవిని అధికార తెలుగుదేశం పార్టీకి దక్కుతుందా లేక మళ్లీ యధావిధిగా వైసీపీ చేతుల్లోకి పగ్గాలు వెళ్ళిపోతాయా అనేది శుక్రవారం నాడు వరకు వేచి చూడాల్సిందే మరి.

## పోతూ తొక్కితే దోషాలు పోతాయి

**పోలేరమ్మ జాతరలో వింత ఆచారం.**



యు.కొత్తపల్లి మార్చి 27( మనం న్యూస్) కొత్త అమావాస్య సందర్భంగా గ్రామాల్లో గ్రామదేవతల జాతరలు జరుగుతుంటాయి.ఇందులో భాగంగా యు కొత్తపల్లి మండలం అమీనాబాద్ లో వెలసిన పోలేరమ్మ గ్రామదేవతకి గ్రామస్థులు ఘనంగా గురువారం జాతర కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఒక వింత ఆచారం కొనసాగుతుంది.వందల సంవత్సరాలుగా వస్తున్న ఆచారాన్ని ఇప్పటికీ కొనసాగించడం విశేషం.కొత్త అమావాస్య సందర్భంగా తొలుత పోలేరమ్మ జాతర నిర్వహిస్తారు. అనంతరం వందలాది మంది చిన్నారులు,మహిళలు,వృద్దులు ఉదయం నుంచి ఉపవాసం ఉంటారు..ఉదయం అమ్మవారికి మొక్కులు సమర్పిస్తారు. సాయంత్రం పోలేరమ్మ ఆలయం వద్ద నడి రోడ్డు మీద కిలోమీటర్ల మేర పడుకుంటారు.ఇలా పడుకున్న వారి పైనుండి పోలేరమ్మ గ్రామదేవత పూనిన మహిళ ముందుగా వారిపై నుండి వెళతారు.అనంతరం దున్నపోతు దూడ పిల్ల భక్తులపై నుండి తొక్కుకుంటూ వెళుతుంది.ఇలా దున్నపోతు పిల్ల భక్తులపై నుండి వెళితే మంచి జరుగుతుందని, అలాగే ఎటువంటి అనారోగ్య సమస్యలు రావని,వివాహం కాని వాళ్లకి వివాహాలు జరుగుతాయని భక్తుల నమ్మకం.ఇదే ఆచారాన్ని వందల సంవత్సరాలుగా అచరిస్తున్నమని భక్తులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారీగా అమీనాబాద్ గ్రామస్తులు,సర్పంచ్ నక్క మణికంఠ, పాల్గొన్నారు

# కళలకు జీవం పోసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు



- కళాకారులందరికీ అంతర్జాతీయ రంగస్థల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి దుర్గేష్
- ఏప్రిల్ 16న కందుకూరి వీరేశలింగం జయంతిని పురస్కరించుకొని విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఘనంగా తెలుగు నాటక రంగ దినోత్సవం
- నాటకాన్ని సజీవంగా నిలబెట్టేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ
- మరో 6 నెలల్లో రాష్ట్రానికి నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా తెస్తాం
- కళారంగానికి సేవ చేసే విషయంలో ఎల్లప్పుడూ ముందుంటాం
- రైటర్స్ అకాడమీ ఆధ్వర్యంలో 27,28,29 తేదీల్లో విశాఖలో జరుగుతున్న లీడర్ విశాఖ జాతీయ నాటకోత్సవాలు -2025 లో ముఖ్య అతిథిగా పాల్గొని



వెల్లడించిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

విశాఖపట్టణం మార్చి 27 మనం బ్యూరో నాటకాన్ని సజీవంగా నిలబెట్టేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రపంచ రంగ స్థల దినోత్సవం సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.గురువారం సాయంత్రం విశాఖపట్నం మద్దిలపాలెం లో ఉన్న కళాభారతి ఏసి ఆడిటోరియంలో రైటర్స్ అకాడమీ ఆధ్వర్యంలో 27,28,29 తేదీల్లో జరుగుతున్న లీడర్ విశాఖ జాతీయ నాటకోత్సవాలు -2025 లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా ప్రసంగిస్తూ తెలుగు నాటకాన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తెలుగు నాటకం గొప్పతనాన్ని వివరించిన గొప్ప కార్యక్రమంగా ఈ కార్యక్రమాన్ని మంత్రి దుర్గేష్ అభివర్ణించారు. తెలుగు నాటకం జాతీయ స్థాయిలో పరిఢవిల్లాలి అన్న మాటకు నాందిగా రైటర్స్ అకాడమీ ఆధ్వర్యంలో జరుగుతున్న లీడర్ విశాఖ జాతీయ నాటకోత్సవాలు -2025 నిదర్శనమని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఏప్రిల్ 16వ తేదీన సంఘసంస్కర్త, రచయిత కందుకూరి వీరేశలింగం పంతులు జయంతిని పురస్కరించుకొని విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సీఎం చంద్రబాబు నాయుడు సమక్షంలో తెలుగు నాటక రంగ దినోత్సవం ఘనంగా నిర్వహించనున్నామని అన్నారు. కూటమి ప్రభుత్వం కళలను సజీవంగా నిలబెట్టాలన్న ఆలోచన



చేస్తుందన్నారు. కళాకారులకు ఊతమిచ్చే విధంగా కార్యక్రమాలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి వర్గ సహచరులు అందరూ ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా తీసుకుంటున్నామన్నారు. త్వరలోనే జాతీయ స్థాయిలో తెలుగు నాటకం యొక్క గొప్పతనాన్ని చాటే విధంగా ఏపీలో ముందుగా ప్రభుత్వం తరపున నూటికినూరు శాతం ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు. నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా గతంలోనే మంజూరు చేస్తామని చెప్పినప్పటికీ నాటి ప్రజాప్రతినిధులు ముందుకు తీసుకెళ్లలేదన్నారు. ఇటీవల ఢిల్లీ వెళ్లినప్పుడు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను కలిశానని, ఈ సందర్భంగా నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామాకు అవకాశం ఇవ్వమని కోరానన్నారు. దాని ఏర్పాటుకు సంబంధించిన స్థలాన్ని చూపిస్తామన్నారు. రానున్న ఆరు నెలల కాలంలో రాష్ట్రానికి నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామాను తీసుకొస్తామన్నారు. సూర్యలంక బీచ్ అభివృద్ధికి నిధులు కేటాయించమని అడిగానని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ క్రమంలో నేడు రూ.97 కోట్లు కేంద్ర మంత్రిత్వ శాఖ మంజూరు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. విభిన్న కళారూపాల్లో తెలుగువారిది అందెవేసిన చేయి అని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ అన్నారు.కళలను, కళాకారులను ప్రోత్సహించాల్సిన అవసరముందని మంత్రి దుర్గేష్ ఉద్ఘాటించారు. కొన్ని చోట్ల కొందరు సినిమా రంగంలో ఉన్నప్పటికీ కూడా నాటకాన్ని మర్చిపోలేదన్నారు. ఈ సందర్భంగా నాటకాన్ని కొనసాగిస్తోన్న కర్ణాటకకు చెందిన గిరీష్ ను ఉదహరించారు. తెలుగు సినిమా



రంగానికి చెందిన కళాకారులను ఈ సందర్భంగా మంత్రి ప్రశంసించారు. ఒకప్పుడు రక్తకన్నీరు నాటకాన్ని స్వర్గీయ నాగభూషణం ప్రదర్శించారన్నారు. సినిమాల్లో బిజీగా ఉంటూనే నాటక రంగంపై మక్కువ చూపుతూ అనేక నాటకాలను ప్రదర్శించేవారని గుర్తుచేశారు.కాలక్రమంలో నాటకానికి ప్రాధాన్యత తగ్గుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నాటకం అంటే చిన్నచూపు చూసే పరిస్థితి వచ్చిందని అభిప్రాయపడ్డారు. అమరావతి, విశాఖ, రాజమహేంద్రవరం, తిరుపతిలో గానీ నాటక రంగానికి సంబంధించిన కార్యక్రమాలు చేపట్టి వృద్ధి చెందేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టి ముందుకు వెళ్తామన్నారు. వేదికపై బారిష్టర్ పార్వతీశం నాటకాన్ని ప్రదర్శించిన కళాకారులను ఈ సందర్భంగా అభినందించారు.అలనాటి చిత్రాల్లో సాంకేతికతను వినియోగించిన తీరును వివరించారు.ఈ సందర్భంగా మోడరన్ థియేటర్ విధానంపై మంత్రి మాట్లాడారు. సీఎం చంద్రబాబు పదే పదే అంటున్నట్లు ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ ను నాటకానికి ఏ విధంగా వినియోగిస్తే బాగుంటుందో ఆలోచిస్తామన్నారు. హావభావాలు, ఆంగికం,వాచకం, అభినయం ఉంటూనే సహజత్వానికి తగ్గట్టుగా నటుల ప్రతిభ తగ్గకుండా అవసరమైన మేర సాంకేతికతను వినియోగించాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, రైటర్స్ అకాడమీ నిర్వాహకులు, సిబ్బంది, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారులు, ప్రేక్షకులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో కళలు, కళాకారులకు పెద్దపీట

**కళాకారులందరికీ ప్రపంచ నాటక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్**

**కనుమరుగైన కళలను, చేయూతకు నోచుకోని కళాకారులకు అండగా నిలిచి నాటక రంగానికి పునరుజ్జీవం తెస్తామన్న మంత్రి దుర్గేష్**




విజయవాడ మార్చ్ 27 మనం ప్రతినిధి కూటమి ప్రభుత్వంలో కళలకు, కళాకారులకు ఆదరణ కల్పించి పెద్దపీట వేస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. గురువారం ప్రపంచ నాటక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్ గత ప్రభుత్వంలో కనుమరుగైన కళలను, చేయూతకు నోచుకోని కళాకారులకు అండగా నిలిచి నాటక రంగానికి పునరుజ్జీవం తెస్తామన్నారు. కళలు, కళాకారులకు తగిన ప్రోత్సాహం అందించి అవార్డులతో సత్కరిస్తామన్నారు. నాటకం నిత్యనూతనం, సజీవం, అద్భుత దృశ్యకావ్యమని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ అభివర్ణించారు.మనిషిని మనిషిగా చూపించేది నాటకమని సంక్షోభం నుండి ప్రశాంతతవైపు, ఆవేదన నుండి ఆనందం వైపు, విలాపం నుండి ఉల్లాసం వైపు, అంధకారం నుండి ప్రకాశం వైపు నడిపించేది నాటకమని వివరించారు. చతుర్విధాభినయాలు నాటక ప్రదర్శనకు పట్టుగొమ్మలు అన్నారు. ఆ విశిష్టతను ప్రపంచానికి చాటి చెప్పడమే ప్రపంచ రంగస్థల దినోత్సవ ఉద్దేశమన్నారు. రంగస్థలంపై హావభావాలతో, సంభాషణా చాతుర్యంతో, పాత్రోచితమైన వేషధారణతో, నవరసాలకు ప్రతినిధులై ప్రేక్షక మనోఫలకంపై చిత్రించేవే నాటకంలోని పాత్రలు అని తెలిపిన మంత్రి దుర్గేష్ ఇటీవల తాను ప్రదర్శించిన బాలచంద్రుడి ఏకాపాత్రాభినయ పాత్రను గుర్తుచేసుకున్నారు.కళ ఒక సాధనం, జనచైతన్యానికి అదొక ఆయుధమని లెనిన్ వ్యాఖ్యలను ఈ సందర్భంగా గుర్తుచేశారు. భూత, భవిష్యత్, వర్తమానాలకు వారధిగా నిలిచే ఏకైక కళారూపం నాటకమని అలాంటి కళలను ప్రదర్శించే ప్రతిభ గల కళాకారులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తుందని మంత్రి దుర్గేష్ అన్నారు.

## నిత్యావసరాల ధరలపై పటిష్ట పర్యవేక్షణ

**- సామాన్య ప్రజల ప్రయోజనాలు కాపాడేందుకు సమష్టి కృషి అవసరం**

**- భవిష్యత్తు ప్రణాళికపై ఏప్రిల్‌లో వర్క్‌షాప్**

**- ఉత్పత్తి, వినియోగ, వ్యాపార వర్గాలతో మేధో మథనం**

**- లిధరల పర్యవేక్షణ కమిటీ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**





విజయవాడ మార్చి 27 మనం ప్రతినిధి వినియోగదారుల ప్రయోజనాలకు భరోసా కల్పించేలా కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువుల ధరలపై పటిష్ట పర్యవేక్షణ అవసరమని, బ్లాక్ మార్కెట్ వంటి చర్యలకు పాల్పడకుండా నిఘాతో పాటు అప్రమత్తత అవసరమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ స్పష్టం చేశారు.గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జిల్లాస్థాయి ధరల పర్యవేక్షణ, నియంత్రణ, మార్కెట్ జోక్యం కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పౌర సరఫరాలు, మార్కెటింగ్, వ్యవసాయం, ఉద్యాన తదితర శాఖల అధికారులతో పాటు వ్యాపార, వాణిజ్య సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. గతేడాది ఫిబ్రవరి, మార్చితో పోల్చితే ఈ ఏడాది ఫిబ్రవరి, మార్చిలో కూరగాయల ధరల్లో వ్యత్యాసాలు, విజయవాడ రాజీవ్‌గాంధీ హోల్‌సేల్ కూరగాయల మార్కెట్, కాళేశ్వరరావు రిటైల్ మార్కెట్ల పరిస్థితులకు అనుగుణంగా విజయవాడ రైతుబజార్లలో నిర్ణయించిన ధరలు, బియ్యం, కందిపప్పు, పామాయిల్ తదితర నిత్యావసర సరుకుల ధరల్లో మార్పులు తదితరాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాన్య ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నిత్యావసర వ్యవసాయ, ఇతర వస్తువుల ఉత్పత్తి ధోరణులు, ప్రస్తుత ధరలు, భవిష్యత్తు ధరలపై అంచనాలు తదితరాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు విశ్లేషించి ధరలు నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఏవైనా వస్తువుల ధరలు ఒక్కసారిగా పెరిగితే యుద్ధప్రాతిపదికన స్పందించి, వినియోగదారులు ఇబ్బంది పడకుండా మార్కెటింగ్ జోక్యంతో పాటు ఇతర చర్యలు తీసుకోవాలన్నారు. అమరావతికి ముఖద్వారంగా విజయవాడ శరవేగంగా అభివృద్ధి చెందుతోందని, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని రైతులు, వినియోగదారులు, వ్యాపార వాణిజ్య వర్గాల ప్రయోజనాల పరిరక్షణకు ప్రణాళికల రూపకల్పన, అమలు లక్ష్యంగా ఏప్రిల్‌లో భాగస్వామ్య పక్షాలతో వర్క్‌షాప్ నిర్వహించడం జరుగుతుందని.. మేధోమథనంలో వచ్చిన సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకోనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.సమావేశంలో డీఎస్‌వో ఎ.పాపారావు, జిల్లా అగ్రిట్రేడ్ అండ్ మార్కెటింగ్ అధికారి కె.మంగమ్మ, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, లీగల్ మెట్రాలజీ డిప్యూటీ కంట్రోలర్ కృష్ణ చైతన్య, జిల్లా ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, రైసు మిల్లర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం ప్రాజెక్టు నుంచి నీళ్లు వదిలేలోపే పునరావాసం పూర్తి







**2026 డిసెంబర్ నాటికి పునరావాసం...**

**2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి**

**రూ.829 కోట్లు నేరుగా నిర్వాసితుల అకౌంట్లో జమ చేసిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిది**

**మాది మాయ మాటలు చెప్పే ప్రభుత్వం కాదు.. చెప్పింది చేసి చూపించే ప్రభుత్వం**

**గత ప్రభుత్వంలో మిమ్మల్ని పట్టించుకున్న నాథుడే లేడు**

**అర్హులైన ప్రతిఒక్కరికీ పరిహారం అందిస్తాం... ఆదాయం, జీవనప్రమాణాలు పెంచేందుకు చర్యలు**

**పోలవరం నిర్వాసితులతో ముఖాముఖిలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

**వైసీపీ ప్రభుత్వంలో తీవ్ర ఇబ్బందులు పడ్డామన్న నిర్వాసితులు**

పోలవరం, మార్చి 27 మనం ప్రతినిధి 'పోలవరం ప్రాజెక్టు ఏపీకి జీవనాడి. ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. 2027 నాటికి పునరావాసం పూర్తి చేయాలని సంకల్పంతో ముందుకెళ్తున్నాం. వీలైతే పోలవరం ప్రాజెక్టు నుంచి నీళ్లు వదలకముందే నిర్వాసితులందరికీ పునరావాసం పూర్తి చేస్తాం. 2027 డిసెంబర్ నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి, 2026 డిసెంబర్‌కే పునరావాసం కల్పించ%శీ% కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని అధికారులను కోరుతున్నా. అందుకు అవసరమైన సిబ్బందిని ఇస్తాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను సీఎం చంద్రబాబు గురువారం ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. అనంతరం నిర్వాసితులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు.

### ఖర్చుచేసే ప్రతిపైసా నిర్వాసితులకే చెందాలి

2014లో మేము అధికారంలోకి రాకముందు నిర్వాసితులకు చాలా తక్కువ పరిహారం ఇచ్చారు. 2014లో ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక రూ.4,311 కోట్ల పరిహారం చెల్లించాం. కానీ 2019లో వచ్చిన ప్రభుత్వం ఆ ఐదేళ్లలో ఒక్కసారి కూడా మీ గురించి ఆలోచించడం కానీ, పట్టించుకోవడం కానీ చేయలేదు. కనీసం మీ సమస్యల పట్ల ఆలోచించిన దాఖలాలు కూడా లేవు. పోలవరం పూర్తవ్వాలంటే తెలంగాణలోని 7 ముంపు మండలాలు ఏపీలో విలీనం చేయాలని అప్పట్లో ప్రధాని మోదీని ఒప్పించాం. వీలైనంత వరకు మీకు న్యాయం చేసి ఆదుకోవాలని ముందుకెళ్లాం. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్వాసితుల అకౌంట్లో రూ.829 కోట్లు జమ చేశాం. 2014-19 మధ్య మా ప్రభుత్వం ఇచ్చే పరిహారం సరిపోదని ప్రతిపక్షంలో ఉన్న జగన్ రూ.10 లక్షలు పరిహారం ఇస్తానన్నాడు...ఇచ్చాడా.? ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో ఒక్కపైసా బాధితులకు రూపాయి కూడా ఇచ్చింది లేదు. కనీసం వరదలు వచ్చినప్పుడు కూడా మిమ్మల్ని పట్టించుకోలేదు. మళ్లీ రానున్న రోజుల్లో మీ దగ్గరకు వచ్చి అది చేస్తాం... ఇది చేస్తాం అని చెప్పి మీ వద్దకు వస్తారు. గత పాలకులు పోలవరం ప్రాజెక్టుకు ఏ గతి పట్టించారో చూశాం. 2019లో మా ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చి ఉండుంటే 2020కి ప్రాజెక్టు పూర్తయ్యేది. ఆలస్యం చేయడం వల్ల ఖర్చు భారీగా పెరిగిపోయాంది. రూ.400 కోట్లతో డయాఫ్రం వాల్ కడితే వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కొట్టుకుపోయింది. ఇప్పుడు మళ్లీ రూ.990 కోట్లతో కొత్త డయాఫ్రంవాల్ నిర్మిస్తున్నాం. ప్రజాధనాన్ని విచ్చలవిడిగా వృథా చేశారు. ఖర్చు పెట్టే ప్రతిపైసా మీకే చెందాలి. ప్రజల సొమ్మును ప్రజల కోసమే ఖర్చు చేయాలి తప్ప దుర్వినియోగం చేయకూడదు.

### గత పాలకులు పోలవరం నిధులు మళ్లించారు

నేను సోమవారాన్ని పోలవరంగా మార్చుకుని పనిచేశాను. 33 సార్లు ప్రాజెక్టును సందర్శించాను. దళారులు, మోసగాళ్లకు అవకాశం లేకుండా చేస్తాం. కొందరి పేర్లు తొలగించారని బాధితులు చెబుతున్నారు... విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం. అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం చెల్లిస్తాం%శా% ఏ ఒక్కరికీ అన్యాయం జరగనివ్వం. పోలవరానికి కేంద్రం ఇచ్చిన నిధులను గత పాలకులు ఇతర అవసరాలకు మళ్లించారు. ప్రాజెక్టు సకాలంలో పూర్తయి ఉంటే మీరు ఈ పాటికే స్థిరపడేవారు. పోలవరం హైడల్ ప్రాజెక్టు పూర్తయి ఉంటే రూ.2,500 కోట్ల ఆదాయం వచ్చేది. దాన్ని కూడా ఆలస్యం చేయడంతో అదనపు భారం పడి ఖర్చు కూడా పెరిగింది.

### మా ప్రభుత్వంలో మాయమాటలు చెప్పేవారు లేరు

పునరావాసం కల్పించిన తర్వాత మీ ఆదాయ మార్గాలు, జీవన ప్రమాణాలు పెరగడానికి చర్యలు తీసుకుంటాం మీరు బ్రహ్మాండంగా ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించారు. మీరు ధైర్యంగా ఉండండి. ఇది మీ ప్రభుత్వం... మనందరి ప్రభుత్వం. మంచిని మంచిగా చెప్తే మరింత మంచి జరుగుతుంది. మంచి చేసిన వారికి సహకరించకపోతే తప్పే అవుతుంది. ఈ ప్రభుత్వంలో దళారులు, దొంగలు, మోసగాళ్లు, మాయ మాటలు చెప్పేవారు అస్సలు లేరు. చేసే పని మాత్రమే చెప్పి చేసి చూపిస్తాం. ప్రాజెక్టు కోసం గిరిజనులు ఎక్కువ త్యాగం చేశారు. ఇళ్లు నిర్మించుకునే గిరిజనులకు రూ.75 వేలు అదనంగా మన కూటమి ప్రభుత్వం అందిస్తోంది' అని సీఎం చంద్రబాబు అన్నారు.